నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బండ్లగూడ : గంధంగూడ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు పలు ప్రాంతాల్లో సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ అమర్‌సింగ్ తెలిపారు. ఇండస్‌వ్యాలీ, సంజయ్ గాంధీనగర్, భవానీ కాలనీ, బైరాగీగూడ, శివసాయినగర్, సుబ్రమణ్యం కాలనీ, రంగారెడ్డి కాలనీ, దత్తాత్రేయకాలనీ, వాల్మీకి ఆశ్రమం, శివపురి కాలనీ, సాయిబాలాజీనగర్, కేకే-1, కేకే - 2, ఫీల్‌గుడ్ హోమ్స్, శ్రీనివాస్ కాలనీ, కేకే-4, తిరుమల హిల్స్, గంధంగూడ, విఘ్నేశ్వర కాలనీ ప్రాంతాల్లో, మధ్యాహ్నం. 2 నుంచి 5 గంటల వరకు స్నేహిత హిల్స్ సబ్‌స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ అకాడమీ, అభ్యుదయనగర్, సంధ్యనగర్, ఇందిరమ్మకాలనీ, ఆదర్శనగర్, మచన్‌పల్లి ఎన్‌క్లేవ్, ఆనంద్‌నగర్, వీరబ్రహ్మేంద్రకాలనీ, ద్వారాకనగర్, భారతీనగర్, యాదవ మిత్ర కాలనీ, డీడీ కాలనీ, సాయిబాబా నగర్, కాలిమందిర్ ప్రాంతాల్లో సరఫరా ఉండదు.

జూబ్లీహిల్స్ : విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా సోమవారం వివిధ 11 కె.వి. ఫీడర్ల పరిధిలో సరఫరా నిలిపివేస్తున్నట్లు బంజారాహిల్స్ సీబీడీ ఏడీఈ గోపి తెలిపారు. ముషకంజా సబ్‌స్టేషన్ మెరీడియన్ ఫీడర్‌తో పాటు నిమ్స్ సబ్‌స్టేషన్ తాతారావు ఫీడర్, రోడ్ నం. 2 సబ్‌స్టేషన్ ఈ సేవా ఫీడర్, సెలబ్రేషన్ ఫీడర్ల పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. యూసుఫ్‌గూడ సబ్‌స్టేషన్ వెంకటగిరి ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు.. నిమ్స్ సబ్ స్టేషన్ మోడల్ హౌస్ ఫీడర్‌తో పాటు యూసుఫ్‌గూడ సబ్‌స్టేషన్ స్టేడియం ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా ఉండదు.

దారి చూపండి మహాప్రభో..

కృష్ణకాంత్ పార్క్ బయట ఫుట్ వద్ద ఇష్టానుసారంగా ఆపిన వాహనాలు

అమీర్‌పేటలో రహదారి పై ఆపిన వాహనాలు

ఆక్రమణలకు గురైన పుట్‌పాత్‌లతో అవస్థలు
కబ్జా చేసిన పుట్‌పాత్‌లపై కొనసాగుతున్న వ్యాపారాలు

వెంగళరావునగర్, నవంబర్ 24 : కొందరు దర్జాగా పుట్‌పాత్‌లను ఆక్రమించి.. వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. కాలిబాట లేకపోవడంతో పాదచారులు రోడ్డెక్కి ప్రమాదాల బారినపడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎర్రగడ్డలోని హైదరాబాద్ – ముంబై జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న పుట్‌పాత్‌లను ఏండ్ల తరబడి కబ్జా చేసి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. నార్త్ ఇండియా నుంచి వచ్చిన సెటిలర్లు మాఫియాగా మారి వ్యాపారాలు నిర్వహిస్తున్నారు.
● కృష్ణకాంత్ పార్క్ వద్ద పుట్‌పాత్ ఆనుకుని ఉన్న స్థలం పూర్తిగా ఆక్రమణలకు గురికావడంతో పార్క్‌కు వచ్చే సందర్శకులు, ద్విచక్ర వాహనదారులకు పార్కింగ్ సౌకర్యం లేక పోవడంతో సందర్శకులు ఇబ్బందులు పడ్తున్నారు. ఎస్.ఆర్.నగర్ కమ్యూనిటీ హాల్ నుంచి బల్కంపేట్‌కు వెళ్లే రహదారికి ఇరువైపులా రోడ్లపైనే గంటల తరబడి నిలిపివేయడంతో పాదాచారులకు దారేలేకుండా పోయింది. వెంగళరావునగర్ కాలనీ నుంచి ప్రధాన రహదారికి ఇరువైపులా హోటళ్ల ఎదుట ఫూట్‌షాప్ నిర్వాహకులు ఆక్రమించుకోవడంతో రోడ్లు కుచించుకుపోయాయి. వెస్ట్ శ్రీనివాస కాలనీ హర్ష మెస్ ముందు రోడ్డుకు అడ్డంగా వాహనాలు నిలిపి ఉంచడంతో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. సత్యం థియేటర్ కూడలి వద్ద హోటళ్లు, వాణిజ్య సముదాయాల ముందు అడ్డంగా వాహనాలు నిలపడంతో పాదాచారులు రోడ్డుపై నడవడానికి దారి ఉండటం లేదు. మైత్రీవనం కూడలి నుంచి సారథి స్టూడియోకు వెళ్లే దారిలో ఆటోలు అక్రమ పార్కింగ్‌తో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతున్నాయి.

కనుచూపు మేర కనిపించని ట్రాఫిక్ కానిస్టేబుల్

పాఠశాలలు అధికంగా ఉండే ఎర్రగడ్డలో ఉదయం, సాయంత్రం కనుచూపు మేరలో ట్రాఫిక్ పోలీసులు కనిపించడం లేదని వాహనదారులు, పాదచారులు వాపోతున్నారు. అడ్డదిడ్డంగా వచ్చే వాహనాలతో ట్రాఫిక్ స్తంభించిపోతుంది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు వెళ్లేవారు సకాలంలో వెళ్లలేకపోతున్నారు. వేగంగా దూసుకొచ్చే వాహనాలతో రోడ్లు రక్తసిక్తమవుతున్నాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలకు ఇచ్చే ప్రాధాన్యం రోడ్లపై ఉన్న సమస్య పరిష్కారంలో మాత్రం అలసత్వం ప్రదర్శిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు.

ట్రాఫిక్ పోలీసుస్టేషన్ చౌరస్తాలో ట్రాఫిక్ జామ్..

ఎస్.ఆర్.నగర్ ట్రాఫిక్ పీఎస్ చౌరస్తాలో ట్రాఫిక్ జామ్ అవుతున్నది. పోలీసుల విధి నిర్వహణలో నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఈ చౌరస్తా మారింది. ఎస్.ఆర్.నగర్, మధురానగర్, వెంగళరావునగర్ సిగ్నల్ రోడ్లపై ట్రాఫిక్ పోలీసులు ఉండకపోవడంతో ప్రమాదాలకు ఆస్కారమవుతున్నాయి.

ట్రావెల్స్ బస్సుల వైపు .. కన్నెత్తి చూడని వైనం

రాత్రి వేళల్లో ట్రావెల్స్ బస్సులు ఇష్టానుసారంగా రోడ్లపై నిలుపుతున్నా ట్రాఫిక్ పోలీసులు చూడటం లేదని వాహనదారులు వాపోతున్నారు. ఎస్.ఆర్.నగర్ నుంచి అమీర్‌పేట్ రోడ్లలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను గంటల కొద్దీ నిలుపుతున్నా పట్టించుకోని పరిస్థితి. బస్సుల నిర్వాహకులు, ఫుట్‌పాత్ ఆక్రమణదారుల నుంచి మామూళ్లు అందుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి ట్రాఫిక్ సజావుగా సాగేందుకు ఆక్రమణలు తొలగించి.. అక్రమ పార్కింగ్‌లపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నది.

కార్తిక మాస వనభోజన మహోత్సవం

కార్తీక మాసంను పురస్కరించుకుని ఎల్లారెడ్డిగూడ ఇంజినీర్స్ కాలనీలో ఆదివారం కార్తీక మాస వనభోజన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. సంప్రదాయాలకు అద్దం పట్టే కార్తీకమాస వనభోజన మహోత్సవాల విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్‌గూడ డివిజన్ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, నిర్వాహకులు వెంకట్, శ్రీనివాస్ రావు, శ్రీనివాస్, కాలనీ వాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు. – జూబ్లీహిల్స్

కార్తిక మాస రెడ్డి ఆత్మీయ సమ్మేళనం

నార్సింగిలో కార్తిక మాస రెడ్డి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న సభ్యులు

మణికొండ, నవంబర్ 24 : కార్తికమాస రెడ్డి ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. మణికొండ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నార్సింగిలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ పక్కన ఉన్న కె.వి.ఎం.ఆర్. ఫ్లైడ్ గార్డెన్స్‌లో ఈ సమ్మేళనం వైభవంగా కొనసాగింది. కార్యక్రమంలో కూచికుల్ల నరేందర్ రెడ్డి, కందాడ శ్రీకాంత్ రెడ్డి, రమణ రెడ్డి, బాల్ రెడ్డి, శ్రీపతి రెడ్డి, రామసుబ్బారెడ్డి, శరత్‌రెడ్డి, రామ్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, వెంకటరమణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, కిషన్ రెడ్డి, రాజారెడ్డి, సైదిరెడ్డి, గణేశ్ రెడ్డి, గిర్విరెడ్డి, శైలజరెడ్డి పాల్గొన్నారు.

కైలాస్ కిరణ్‌కు రెజ్లింగ్‌లో సిల్వర్ మెడల్

ఉత్తరాఖండ్‌లో జరిగిన జాతీయ రెజ్లింగ్ చాంపియన్ షిప్ (92 కేజీలు) మణికొండ క్వార్టర్స్‌కు చెందిన కైలాస్‌కిరణ్ సిల్వర్ మెడల్ సాధించాడు. మణికొండ యువజన బృందం ఠాకూర్ దీపక్‌సింగ్ ఆధ్వర్యంలో కైలాస్ కిరణ్‌కు ఆదివారం స్వాగతం పలికి, సన్మానించారు. కార్యక్రమంలో సాయికిరణ్, భానుచందర్, బుద్దోల్ బాబు, అండె లక్ష్మణ్‌రావు, రాజు, శక్తిమాన్, శ్రావణ్, ఆదిత్య, కార్తీక్, చోటులాల్ సింగ్, అనిశ్, నరేందర్, మహేశ్, జ్ఞానేశ్వర్, భాను, మోక్షిత పాల్గొన్నారు. - మణికొండ

హిమాయత్‌నగర్‌లోని ఎస్.ఎన్.రెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో అభివాదం చేస్తున్న మహిళా నాయకులు

మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలి

హిమాయత్‌నగర్,నవంబర్ 24 : చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వక్తలు డిమాండ్ చేశారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లోని ఎస్.ఎన్.రెడ్డి భవన్‌లో ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ రాష్ట్ర సీనియర్ నాయకురాలు పశ్య పద్మ, రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.జ్యోతి, శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర కన్వీనర్ పి.ప్రేమ్ పావని మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మనువాద భావాలను అమలు చేస్తూ మహిళల రక్షణ కోసం చర్యలు తీసుకోవ డంలేదన్నారు. మహిళలు అవమానాలకు గురౌవుతున్నా చట్టాలను అమలు చేయడంలో కేంద్రం విఫలమైందని ఆరోపించారు. మహిళా రక్షణ చట్టాలను సమర్థవంతంగా అమలు చేసి మహిళలు ఆర్థిక, సామాజిక, విద్య, వైద్య పరంగా ఎదిగేందుకు ప్రణాళికలు అమలు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సమావేశంలో ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షురాలు సదాలక్ష్మి, ఉపాధ్యక్షురాలు ఎస్.ఛాయాదేవి, ఎం.నళినిరెడ్డి, బండి జంగమ్మ, సహాయకార్యదర్శులు ఫమీదా, లతాదేవి, నాయకులు జయలక్ష్మి, పోటు కళావతి పాల్గొన్నారు.

రక్తదానం.. ప్రాణదానం

రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని రాష్ట్ర బజరంగ్ దళ్ సురక్ష ప్రముఖ్ ముకేశ్ యాదవ్ అన్నారు. బాబుల్‌రెడ్డి నగర్‌లో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముకేశ్ యాదవ్ విచ్చేశారు. ఆపదలో ఉన్న వారిని కాపాడేందుకు ఈ రక్తం ఉపయోగపడుతుందన్నారు. రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్లు అందజేశారు. నాయకులు మహేందర్, రాహుల్, అజయ్ పాల్గొన్నారు.
- మైలార్‌దేవ్‌పల్లి

ఉమ్రాకు బయలుదేరిన యాత్రికులు

ఉమ్రా యాత్రకు శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి 50 మంది యాత్రికులు బయలుదేరారు మక్కా, మదీనా లాంటి పుణ్యక్షేత్రాలు, దర్గాలను దర్శించుకొని వస్తామని యాత్రికులు తెలిపారు. ఇస్లామిక్‌లు వారి జీవితంలో ఒక్కసారైన ఉమ్రా వెళ్లడం కోసం కష్టపడుతారని వివరించారు. 50 మంది యాత్రకులు 15 రోజుల పాటు అక్కడికి వెళ్లి తిరిగి వస్తారని, వారికి అవసరమైన ఏర్పాట్లు అందిస్తున్నట్లు నిర్వాహకుడు ఫయాజ్ అలీ తెలిపారు.
- శంషాబాద్ రూరల్

26 న ధర్నాను విజయవంతం చేయాలి

కార్మిక హక్కుల పత్రాలను విడుదల చేస్తున్న సీఐటీయూ జిల్లా నాయకుడు రుద్రకుమార్

శంషాబాద్ రూరల్ : ఈ నెల 26న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రకుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం శంషాబాద్‌లో మున్సిపల్ కార్మికులు సమావేశం నిర్వహించగా.. ముఖ్యఅతిథిగా రుద్రకుమార్ పాల్గొన్నారు. ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలలు గడిచిన హామీలు అమలు చేయడంలేదన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇస్తామని ఇవ్వడంలేదన్నారు. ఉపాధి హామీ కూలీల వేతనాలను పెంచుతామని పెంచాలేదన్నారు. కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశాడు. రూ.26వేల వేతనంతో పాటు రూ.10వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధనకు ఇందిరపార్కు వద్ద నిర్వహించే మహా ధర్నాకు కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, కార్యదర్శి నాగేశ్, సీఐటీయూ జిల్లా నాయకుడు నీరటి మల్లేశ్, కార్మికులు యాదమ్మ, ఇందిర, రవి పాల్గొన్నారు.

కుటుంబ సర్వేకు 26 వరకు అవకాశం

శంషాబాద్ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే ఈ నెల 26 వరకు అవకాశం ఉందని శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఎవ్వరైన కుటుంబ సర్వే నిర్వహిస్తున్న సమయంలో అందుబాటులో లేని వారి వివరాలు సేకరించడం కోసం మరో రెండు రోజులు అవకాశం కల్పించిన్నట్లు వివరించారు. వివరాలు నమోదు చేయించుకొని వారు శంషాబాద్ మున్సిపాలిటీలోని ఎన్యుమరేటర్ లత (8074299298) కు తెలియజేయాలని సూచించారు.

ఆధ్యాత్మిక విలువలు పెంపొందించుకోవాలి

ఆధ్యాత్మిక విలువలు పెంపొందించుకోవాలని భూలక్ష్మి ఆలయ కమిటీ అధ్యక్షుడు తోట శివకుమార్ ముదిరాజ్ కోరారు. కార్తిక మాసం పురస్కరించుకుని ఆదివారం నారాయణగూడలోని భూ లక్ష్మి ఆలయంలో అమ్మవారికి లక్ష పుష్పార్చన చేశారు. పూజల అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో పూజారులు రమణాచారి, నరసింహాచార్యులు, ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు కృష్ణయాదవ్, సభ్యులు కృష్ణగౌడ్, దాస్ పాల్గొన్నారు.
- హిమాయత్‌నగర్

ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

బంజారాహిల్స్‌లోని పోలింగ్ కేంద్రంలో జాబితాలను పరిశీలిస్తున్న అధికారులు

పోలింగ్ బూత్‌లో సమ్మరి రివిజన్‌లో పాల్గొన్న అధికారులు

బంజారాహిల్స్ : ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం బంజారాహిల్స్, వెంకటేశ్వరకాలనీ, జూబ్లీహిల్స్ డివిజన్ల పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో బీఎల్వోలు, అధికారులు అందుబాటులో ఉండి నమోదు కోసం దరఖాస్తులు స్వీకరించారు. జాబితాలో తప్పొప్పుల సవరణ, చిరునామా మార్పు, కొత్త ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించడంతో పలు కేంద్రాల్లో కొత్త ఓటర్లు దరఖాస్తులు చేసుకున్నారు. జీహెచ్ఎంసీ సర్కిల్-18 డీఎంసీ ప్రశాంతి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

ఓటరు జాబితా సవరణల క్యాంప్‌లు

జూబ్లీహిల్స్ : ఓటరు జాబితా నమోదు, సవరణలకు యూసుఫ్‌గూడ సర్కిల్‌లో క్యాంప్‌లు ఏర్పాటు చేశారు. డీసీ జాకియా సుల్తానా ఆధ్వర్యంలో పోలింగ్ బూత్‌లలో స్పెషల్ సమ్మరి రివిజన్ నిర్వహించారు.

అంతర్గత రోడ్ల అభివృద్ధి

జూబ్లీహిల్స్ : రహ్మత్‌నగర్ డివిజన్‌లో అంతర్గత రోడ్ల అభివృద్ధి చేపడుతున్నామని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి తెలిపారు. ఆదివారం హనుమాన్ టెంపుల్ లైన్‌లో రూ.41.61 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను స్థానికులతో కలిసి పరిశీలించారు. నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేపట్టాలని సూచించారు.

అయ్యప్పస్వామి పడిపూజ

జూబ్లీహిల్స్ :రహ్మత్‌నగర్ డివిజన్ ఆరోగ్యనగర్‌లో నిర్వహించిన అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమంలో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఖైరతాబాద్, నవంబర్ 24 : ఇండియా చాప్టర్ ఆఫ్ ఇంటర్నేషనల్ హెపటోపాంక్రియాటో బైలరీ అసోసియేషన్, నిమ్స్ ఆధ్వర్యంలో హెపిబీ సర్టిఫికేట్ కోర్సులో శిక్షణా తరగతులు ఆదివారం ముగిశాయి. ఐదు రోజులు సాగిన ఈ తరగతుల్లో 65 మంది ఫ్యాకల్టీ సిబ్బంది దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 50 మంది వైద్యనిపుణులకు హెపటోపాంక్రియాటో బైలరీ కోర్సులో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికేట్లు ప్రదానం చేశారు.

నిమ్స్‌లో ముగిసిన శిక్షణా తరగతులు

ఖైరతాబాద్‌లోని ఓల్డ్ సీఐబీ క్వార్టర్స్‌లో బ్రైట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వి. గోపీనాథ్, జి. గోపాల్, కోశాధికారిగా శివరామేంద్ర ప్రసాద్ ఎన్నికయ్యారు.-ఖైరతాబాద్.

అపార్ట్‌మెంట్ కోసం ఫుట్‌పాత్‌పై ట్రాన్స్‌ఫార్మర్

ట్రాన్స్‌ఫార్మర్ కోసం జరిగిన తవ్వకాలు

ఖైరతాబాద్, నవంబర్ 24 : అపార్ట్‌మెంట్ కోసం ఏకంగా పుత్‌పాత్‌పైనే ట్రాన్స్‌ఫార్మర్ గద్దె నిర్మిస్తున్నారు. స్థానికుల ఒత్తిడి మేరకు జీహెచ్ఎంసీ, విద్యుత్ శాఖ అధికారులు పోలీసుల సహకారంతో గద్దెను కూల్చివేశారు. కొద్ది రోజులకే అదే ఫుట్‌పాత్‌పై సదరు యజమాని ప్రైవేట్ వ్యక్తులతో నిర్మిస్తున్నాడని బస్తీవాసులు ఆరోపిస్తున్నారు. నిర్మాణానికి అడ్డుకుంటుంటే అక్రమ కేసులు పెడుతున్నారని వాపోయారు. ఖైరతాబాద్ డివిజన్‌లోని గాంధీతాత నగర్‌లో రెండు నెలల కిత్రం ట్రాన్స్‌ఫార్మర్ కోసం ఓ అపార్ట్‌మెంట్ యజమాని నిర్మాణానికి 300 మీ. దూరంలో ఉన్న జీహెచ్ఎంసీ ఫుట్‌పాత్‌పై గద్దెను కట్టించాడు. దీనిపై స్థానికులు, పోలీసు, టీఎస్ఎస్పీడీసీఎల్‌సీఎం, సూపరింటెండెంట్, చీఫ్ విజిలెన్స్ అధికారి, డివిజనల్ ఇంజినీర్, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్లకు ఫిర్యాదు చేశారు. దాంతో అధికారులు పోలీసుల సమక్షంలో ఆ గద్దెను కూల్చివేశారు. 20 రోజులు గడవక ముందే తిరిగి అదేస్థానంలో నిబంధనలను విరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తులతో ట్రాన్స్‌ఫార్మర్ గద్దె నిర్మాణం చేపట్టారు. అపార్ట్‌మెంట్ నుంచి దూరంగా ఫుట్‌పాత్‌పై ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్‌ఫార్మర్ వరకు వైర్లను అమర్చేందుకు జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్ వద్ద రెండు విద్యుత్ స్తంభాలను సైతం ఏర్పాటు చేశారు.

అడ్డుకుంటే అక్రమ కేసులు పెడుతున్నారు

నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని కూల్చివేసిన ట్రాన్స్‌ఫార్మర్ గద్దెను మళ్లీ నిర్మిస్తుంటే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా నిర్మాణదారుడికే వత్తాసు పలుకుతున్నారని బస్తీవాసులు క్రాంతి, వెంకటయ్య, కృష్ణ, అభిజిత్, బాలానందం ఆరోపించారు. దీని వెనుక బస్తీ అధ్యక్షుడు, కొందరు కార్యవర్గ సభ్యులున్నారని, గతంలో అడ్డుకున్నందుకు బస్తీ అధ్యక్షుడితో కలిసి తమపై ఖైరతాబాద్ పీఎస్‌లో అక్రమ కేసులు పెట్టారని, అధికారులు సైతం ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీనిపై నగర సీపీతో పాటు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్ వద్ద పెట్టిన విద్యుత్ స్థంబాలు

IN THE COURT OF THE HON'BLE III ADDL SENIOR CIVIL JUDGE -CUM-III ADDL ASSISTANT SESSIONS JUDGE AT L.B. NAGAR
I .A.No 224 of 2024
IN
O.S. No. 383 of 2023
BETWEEN:-
SYED ABDUL MAJID REP BY GPA TAHA YASMEEN ...PLAINTIFF'S
SYED ABDUL SAMD
REP BY GPA TAHA YASMEEN
1) KILARI UPENDER RAO Vs ...DEFENDANT NO 1
2) GUJULA RAGHAVEDER RAJU ...DEFENDANT NO
NOTICE
To,
Gujula Raghvender Raju, S/o G.Papaih, R/o In 1 st Floor, 7-31/12, Plot No 12/Part& 13/ Part, Survey No 11/5, Hydershakote Village, Rajendra Nagar, Gandipet Mandal, Ranga Reddy District, Telangana-500091. ...Defendant no 2
Please take notice that the above Petitioner's/Plaintiff's has filed this Petition for granting Arrears of rent and damages of Rs. 16,90,000/- along with an interest at the rate of 18% per annum from the date of due till date of actual payment for illegal use and occupation of the premises in the suit filed for Eviction and Delivery of Possession of Suit Property before Hon'ble III Additional Senior Civil Judge Cum III Additional Assistant sessions Judge at L B Nagar , and the Hon'ble Court was Pleased to Post the above matter your appearance on 10-12-2024 and the Defendant No 2 named above is here by called upon to appear before the Hon'ble court in person or through counsel by 10.30 a.m. other wise the matter will be heard exparte.
This is for your information.
// By order of the court //
Sd/- G. Venkat Reddy , Sk. Baba Saheb,
Advocate's
Hyderabad , Cell no 9502651999.

IN THE COURT OF THE HON'BLE III ADDL SENIOR CIVIL JUDGE -CUM-III ADDL ASSISTANT SESSIONS JUDGE AT L.B. NAGAR
O.S. No. 383 of 2023
BETWEEN:-
SYED ABDUL MAJID REP BY GPA TAHA YASMEEN
SYED ABDUL SAMD
REP BY GPA TAHA YASMEEN ...PLAINTIFF'S
Vs
1) KILARI UPENDER RAO ...DEFENDANT NO 1
2) GUJULA RAGHAVEDER RAJU ...DEFENDANT NO
NOTICE
To,
Gujula Raghvender Raju, S/o G.Papaih, R/o In 1 st Floor, 7-31/12, Plot No 12/Part& 13/ Part, Survey No 11/5, Hydershakote Village, Rajendra Nagar, Gandipet Mandal, Ranga Reddy District, Telangana-500091. ...Defendant no 2
Please take notice that the above Petitioner's/Plaintiff's has filed above suit for Eviction and Delivery of Possession of Suit Property before Hon'ble III Additional Senior Civil Judge Cum III Additional Assistant sessions Judge at L B Nagar , and the Hon'ble Court was Pleased to Post the above matter your appearance on 10-12-2024 and the Defendant No 2 named above is here by called upon to appear before the Hon'ble court in person or through counsel by 10.30 a.m. other wise the matter will be heard exparte.
This is for your information.
// By order of the court //
Sd/- G. Venkat Reddy , Sk. Baba Saheb,
Advocate's
Hyderabad , Cell no 9502651999.